క్లుప్తంగా

శివరాత్రి ఉత్సవాలకు విప్‌కు ఆహ్వానం



ప్రభుత్వ విప్‌ను ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు

పెగడపల్లి: మండలంలోని వెంగళాయిపేట రాజరాజేశ్వర స్వామి, దీకొండ గట్టు మల్లికార్జున ఆలయాల్లో నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఆలయకమిటీ సభ్యులు ఆహ్వానించారు. శనివారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో అడ్లూరిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ కొండాల్‌రావు, సభ్యులు శంకరయ్య, తిరుపతి, కిషన్, రాజేందర్, సత్యనారాయణరావు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కథలాపూర్: మండలంలోని పోతారంలో ఈనెల 27న నిర్వహించే లొంక రామేశ్వరస్వామి జాతర వాల్‌పోస్టర్‌ను శనివారం ఆలయంలో ఆలయకమిటీ సభ్యులు ఆవిష్కరించారు. 26 న రాత్రి భక్తుల జాగరణ, 27న జాతర ఉత్సవాలు, అన్నదానం ఉంటుదన్నారు. భక్తులు అధికసంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధర్మపురి జలందర్, నాయకులు పులి హరిప్రసాద్, తొట్ల అంజయ్య, శేఖర్, మల్లేశ్, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దేశభక్తి ఉండాలి



మాట్లాడుతున్న హరిచరణ్‌రావు

జగిత్యాల: విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ హరిచరణ్‌రావు అన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమ వ్యవస్థాపకులు బెడెన్, పావెల్ జన్మదినాన్ని పురస్కరించుకుని జ్యోతి హైస్కూల్‌లో శనివారం ప్రపంచ ఆలోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా ఫిబ్రవరి 22న ప్రపంచ ఆలోచన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు, వారిలో సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్త పడాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో గంగాధర్

సారంగాపూర్: నర్సరీల్లో మొక్కలు ఎండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ అన్నారు. మండలంలోని కోనాపూర్, పోచంపేట గ్రామాల్లో నర్సరీలను ఆయన పరిశీలించి, మొక్కలు ఎండకుండా నీటిని అందిస్తూనే, మరిన్ని షేడ్‌నెట్లను ఏర్పాటు చేయాలని ఉపాధిహామీ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.వర్షాకాలంలో నాటడానికి డిమాండ్‌కు తగిన విధంగా మొక్కలను పెంచాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు నరేష్, రవి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ ఉన్నారు.

దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం



పూజలు చేస్తున్న మహిళలు

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేటలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. గ్రామంలో విగ్రహాలను ఊరేగించి, సాయంత్రం మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆదివారం వేకువజామున దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

విద్యార్థుల ఫేర్ వెల్



ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు ఆట, పాటలతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంజీవ్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి, భయపడకుండా పరీక్షలు రాసి రాష్ట్ర స్థాయిలో కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆనంతరం ఇటీవల వివిధ పోటీలను నిర్వహించి, విజేతలకు జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవ్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞాన యాత్రలో విద్యార్థులు



కథలాపూర్: మండలంలోని ఊట్‌పెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహార యాత్రకు వెళ్లారు. విద్యార్థులు మండలంలోని భూషణరావుపేట శివారులో గల రామాలయం, హనుమాన్ ఆలయానికి చేరుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయాల ఆవరణలోని మర్రిచెట్టు నీడలో ఆడుతూ పాడుతూ ఆనందోత్సవాల మధ్య గడిపారు. విద్యార్థులు సామూహికంగా భోజనాలు చేశారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అర్జున్, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కుల రక్షణకు ప్రభుత్వం కృషి



గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మెట్‌పల్లిరూరల్: సేవాలాల్ జయంతి వేడుకల్లో అధికారులు, నాయకులు

• ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్: గిరిజనుల హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కథలాపూర్‌లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో శనివారం పాల్గొన్నారు. గిరిజనులతో కలిసి ఆట పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధి కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ ఎన్నో త్యాగాలు చేశారన్నారు. ఉత్సవాల్లో బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, గిరిజన సంఘం మండల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిరూరల్: గిరిజన జాతిని చైతన్య పరిచేందుకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అని మెట్‌పల్లి,కోరుట్ల తహసీల్దార్లు శ్రీనివాస్,కిషన్ అన్నారు.మెట్‌పల్లి పట్టణంలోని మండల పరిషత్ గెస్ట్‌హౌజ్ ఆవరణలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం మాతా జగదాంబ అమ్మ వారికి,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భోగ్ బండారి హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర్‌రెడ్డి,ఎస్సై రాజు నాయక్, కోరుట్ల నియోజకవర్గ బంజారాల ఉత్సవ కమిటీ చైర్మన్ జరుపుల రవినాయక్, ప్రభాకర్,భీమ్ రాజ్,రాజు, రాయల్‌నాయక్ పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ బీజేపీ వెంటే



మాట్లాడుతున్న భోగ శ్రావణి

రాయికల్: పట్టభద్రులంతా బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థికే మద్దతిస్తున్నారని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భోగ శ్రావణి అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పేలా బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిలకు తొలి ప్రాధాన్యత ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, నాయకులు కుర్మ మల్లారెడ్డి, గోపాల్, రాజిరెడ్డి, సామల్ల సతీశ్, సంజీవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైద్యసాయం అందించేందుకు కృషి



జలేందర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

జగిత్యాలరూరల్: వైద్య సహాయానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన బొంతల జలేందర్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, ఆయనను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జలేందర్ వైద్య సేవలకు అవసరమైన ఖర్చు ప్రభుత్వం నుంచి అందేలా కృషి చేస్తానని వారి భరోసా ఇచ్చారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్‌రావు కారుకు ప్రమాదం



కారును ఢీకొన్న లారీ

కోరుట్ల: కోరుట్ల పూల్‌వాగు బ్రిడ్జి వద్ద శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు కారును లారీ కొట్టింది. ఈ ప్రమాదంలో శేఖర్‌రావు చేయికి స్వల్ప గాయమైంది. కారు డ్రైవర్ రమేశ్ చేతికి కూడా గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన అనంతరం శేఖర్‌రావు కాన్వాయ్‌లో ఉన్న మరో కారులో ఇంటికి వెళ్లినట్లు సమాచారం.

ఇసుక డంపులు సీజ్

మేడిపల్లి: భీమారం మండలంలోని మన్నేగూడెంలో శనివారం రెవెన్యూ, మైనింగ్ అధికారులు భారీగా ఇసుక డంపులను సీజ్ చేశారు. కథలాపూర్ మండలంలోని బొమ్మెన, తక్కళ్లపెల్లి గ్రామాల నుంచి ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో అధికారులు దాడులు నిర్వహించి ఇసుక సీజ్ చేసినట్లు అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజ్ చేసిన ఇసుక డంపులను త్వరలో వేలం నిర్వహిస్తామని తహసీల్దార్ రవికిరణ్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు..

సారంగాపూర్: బీర్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల మీదుగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పోలీసులు శనివారం పట్టుకుని కేసు నమోదు చేశారు. ఏఎస్సై రవీందర్ కథనం ప్రకారం అరెపల్లి నుంచి ఐదు ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా, రెవెన్యూ పరిశీలకుడు శ్రీనివాస్ కోమన్‌పల్లి శివారులో డొంకేశ్వర్ వద్ద ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్లు, యజమానులు జక్కుల శశి, కుంబాల శేఖర్, కామెర రాజేశ్, చిర్నేని శ్రీనివాస, జంగిలి మహేశ్‌పై కేసు నమోదు చేసి, ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

పసుపును ఎత్తుకెళ్లిన దొంగలు

మెట్‌పల్లిరూరల్: కల్లంలో ఆరబోసిన పసుపు పంటను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటన మెట్‌పల్లి మండలంలో జరిగింది. వేంపేట గ్రామానికి చెందిన ఏలేటి వినోద్‌రెడ్డి శుక్రవారం సుమారు 18 క్వింటాళ్ల పసుపును ఉడకబెట్టి కల్లంలో ఆరబోశాడు. అర్ధరాత్రి వరకూ కాపలా ఉన్నాడు. శనివారం ఉదయం వెళ్లేసరికి సుమారు 3 క్వింటాళ్ల వరకు పసుపు మాయమైంది. దీంతో బాధితుడు మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పసుపు విలువ రూ.30 వేల వరకు ఉంటుందని రైతు తెలిపాడు. దొంగలను పట్టుకుని చర్యలు తీసుకోవాలని కోరాడు.

వాహన తనిఖీలో ఏఎస్సైకి తీవ్రగాయాలు

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ శివారుల్లో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో ఏఎస్సైకి తీవ్రగాయాలయ్యాయి. ఎస్సై సధాకర్ కథనం ప్రకారం.. రూరల్ ఏఎస్సై శంకరయ్య ఆధ్వర్యంలో పోలీసులు శనివారం రాత్రి వాహనాల తనిఖీ చేస్తుండగా పెగడపల్లి మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన ద్విచక్రవాహనదారుడు అతివేగంగా వచ్చి ఏఎస్సైని ఢీకొట్టాడు. దీంతో ఏఎస్సైకి తీవ్ర గాయాలు కాగా జగిత్యాల ఆస్పత్రికి తరలించారు.

ఆటో బోల్తా: నలుగురికి గాయాలు



మల్యాల: మల్యాల నుంచి తాటిపల్లి వైపు వెళ్తున్న ఓ ఆటో బైక్‌ను తప్పించబోయి బోల్తాపడింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ శ్రీనివాస్, మరో ముగ్గురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. తాటిపల్లికి చెందిన వీరమ్మ తాటిపల్లి గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న తమ పిల్లల వద్దకు వెళ్తోంది. కోరుట్ల మండలం ఐలాపూర్‌కు చెందిన కె.శైలజ, చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన బి.సదయ్య గాయపడిన వారిలో ఉన్నారు. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది వచ్చి క్షతగాత్రులను జగిత్యాల ఆస్పత్రికి తరలించారు.

పీహెచ్‌సీ తనిఖీ

కోరుట్లరూరల్: కోరుట్ల మండలం అయిలాపూర్ పీహెచ్‌సీని శనివారం డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్‌రెడ్డి తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, మందుల స్టాక్, ఓపీ తీరును పరిశీలించారు. రోగులకు సేవలు సకాలంలో అందించాలని సూచించారు. ఆయన వెంట పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ధనుంజయ్ ఉన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

జగిత్యాలరూరల్: మహిళలు ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో రమాదేవి అన్నారు. శనివారం మండల సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ వీఏవోలకు ఆరోగ్యం, పౌష్టికాహారంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలకు ఆరోగ్యం పట్ల సరైన ఆహారం తీసుకోవడంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏపీడీ చరణ్‌దాస్ మాట్లాడుతూ, శిక్షణ తరగతులను రెండు బ్యాచ్‌లుగా చేసి 9 మండలాల చొప్పున శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, ఏపీఎం గంగాధర్, సీసీలు, స్త్రీనిధి మేనేజర్ రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

శివార్చనతో ముక్తి సాధ్యం

కోరుట్ల: శివార్చనతోనే ముక్తి సాధ్యమవుతుందని శృంగేరి శారదా పీఠం ఆస్థాన పౌరాణికులు డా.గరెపల్లి మహేశ్వర శర్మ అన్నారు. శనివారం రాత్రి శ్రీ లింగ పురాణ మహా సప్తాహంలో ఆయన ప్రసంగించారు. సమస్త ప్రాణులకు శివార్చనతో మోక్షం దక్కుతుందని శ్రీకాలహస్తి పుణ్యక్షేత్ర సందర్శనతో అవగతమవుతుందన్నారు. కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షుడు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో క్రీడా సాంస్కృతిక దినోత్సవం

సారంగాపూర్: బీర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం క్రీడా సాంస్కృతిక దినోత్సవంతో పాటు, ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ధర్మపురి, బీర్‌పూర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు శైలజ, రామకృష్ణ, అధ్యాపకులు, పాల్గొన్నారు.

పది కేంద్రాల్లో గురుకుల ప్రవేశ పరీక్ష

మేడిపల్లి: సాంఘిక సంక్షేమ, మహాత్మ జ్యోతిరావుపూలే, టీజీఆర్ గురుకులాలు, గిరిజన గురుకులాలో 5 నుంచి9 తరగతిలో ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు జరుగుతుందని జిల్లా నోడల్ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉదయం 10 గంటల లోపు కేంద్రాలకు చేరుకోవాలని పేర్కొన్నారు.



కథలాపూర్: మండలకేంద్రం నుంచి భూషణరావుపేట గ్రామానికి వెళ్లే రోడ్డులో ఎస్సారెస్పీ వరదకాలువ వంతెన వద్ద ఇసుక పేరుకుపోయింది. బైక్‌లపై వెళ్లేవారు ఇసుకను గమనించకుంటే అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. అధికారులు చొరవ చూపి ఇసుక పేరుకుపోకుండా చర్యలు తీసుకుని, ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
లక్ష్మీకాంత్, ఆర్‌అండ్‌బీ,ఏఈ, కథలాపూర్ క్లస్టర్, సెల్ నంబర్: 7702537843

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

• వరంగల్ తూర్పు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోరుట్ల/ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పథకాలే ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డిని గెలిపిస్తాయని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుతో కోరుట్ల, ఇబ్రహీంపట్నంలో పర్యటించారు. నియోజకవర్గంలో 8,763 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని, మెజార్టీ ఓట్లు కాంగ్రెస్‌కు వేసేలా చూడాలని సూచించారు. బీఆర్‌ఎస్ పదేళ్లలో చేయని అభివృద్ధిని కాంగ్రెస్ ఏడాదిలో చేసి చూపిస్తోందన్నారు. నర్సింగరావు మాట్లాడుతూ నరేందర్‌రెడ్డి గెలుపు కోసం ఇప్పటికే రెండు సభలు ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లకు వ్యక్తిగతంగా కరపత్రాల ద్వారా సమాచారం పంపుతున్నామన్నారు. కో-ఆర్డినేటర్ వేణుయాదవ్ మాట్లాడుతూ మేధావులు ఆలోచించి నరేందర్‌రెడ్డికి మద్దతు తెలపాలని కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు అన్నం అనిల్, ఆడెపు మధు, సోగ్రాబీ, మచ్చ కవిత, ఎంబేరి నాగభూషణం, నయీం, కటుకం చంద్రశేఖర్, సత్యనారాయణ, పుప్పాల ప్రభాకర్, ఎలిశెట్టి భూంరెడ్డి, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, బాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, గంగాధర్ పాల్గొన్నారు.

బీర్‌పూర్ మండలంలో నాయకుల ప్రచారం

సారంగాపూర్: బీర్‌పూర్, సారంగాపూర్ మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి ఓటేయాలని కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులను కలిసి శనివారం ఓట్లను అభ్యర్థించారు. బీర్‌పూర్, సారంగాపూర్ మండల బీజేపీనాయకులు, కార్యకర్తలు జగిత్యాలలో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన పట్టబద్రుల ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లారు.

నరేందర్‌రెడ్డికి అవకాశం ఇవ్వండి

జగిత్యాలటౌన్: విద్యార్థులు, నిరుద్యోగులకు వారధిగా నిలిచేందుకు కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు. శనివారం వివేకానంద మినీస్టేడియం, విద్యానగర్ రామాలయం మైదానాల్లో పట్టభద్ర ఓటర్లను కలిసిన జీవన్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నరేందర్‌రెడ్డికి ఓటు వేసి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, నాయకులు బండ శంకర్, పుప్పాల అశోక్, దామోదర్‌రెడ్డి, సిరికొండ సింగరావు తదితరులు ఉన్నారు.

సమాచారం

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం సోమన్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని సంగంపల్లి, సోమన్‌పల్లి, హబ్సీపూర్ గ్రామాల్లో ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పొలాస ఏఏఈ సుందర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సారంగాపూర్: సారంగాపూర్ సబ్‌స్టేషన్‌లో పరిధిలోని సారంగాపూర్, పోతారం, బట్టపల్లి, గణేష్‌పల్లి, నాయిపుగూడెం గ్రామాలకు ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రవీణ్ తెలిపారు.

నేడు మెట్‌పల్లిలో సాగర్‌జీ పర్యటన

మెట్‌పల్లి: మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు ఆదివారం మెట్‌పల్లిలో పర్యటిస్తారని బీజేపీ పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్ తెలిపారు.

రేపు దివ్యాంగులకు ఇంటర్వ్యూలు

పెగడపల్లి: ఎకానమిక్ రిహాబిలిటేషన్ (ఈఆర్‌ఎస్) పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఈ నెల 24 న మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ధ్రువీకరణ పత్రాల మూడు జిరాక్స్ సెట్లతో ఉదయం 11:30 గంటలకు హాజరు కావాలని పేర్కొన్నారు.

పటిష్ట ప్రణాళికతో ఎమ్మెల్సీ ఎన్నికలు

• ఎస్పీ అశోక్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాలక్రైం: పటిష్ట ప్రణాళికతో.. ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించేలా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. పోలింగ్ నిర్వహణపై తన కార్యాలయంలో డీఎస్పీ, సీఐలతో సమావేశమయ్యారు. ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి నిఘా ఉంచాలని అన్నారు. కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడాలని, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు పెట్టాలన్నారు. జిల్లావ్యాప్తంగా 71 పోలింగ్ కేంద్రాల్లో 36,423 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారని పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్స్‌లను పటిష్ట భద్రత మధ్య స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించాలన్నారు. అదనపు ఎస్పీ భీంరావు, డీఎస్పీ రఘుచందర్, రాములు, సీఐలు రాంనర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, వేణుగోపాల్, రవి, నిరంజన్‌రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌లు కిరణ్‌కుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.